ఎమ్మెల్యే హామీతో సమ్మె విరమించిన గోవాడ సుగర్స్ కార్మికులు

విశాలాంధ్ర-చోడవరం : వేతన బకాయిలు చెల్లించాలంటూ గడిచిన వారం రోజులగా విధులు బహిష్కరించి సమ్మెకు దిగిన గోవాడ సుగర్స్ కార్మికులు స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు స్పష్టమైన హామీతో సమ్మె విరమించి శనివారం నుండి విధులకు హాజరైనట్లు సంఘం అధ్యక్షుడు కె. భాస్కరరావు, రాయి సూరిబాబు సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలియజేశారు. ఫ్యాక్టరీలో గల రెండు కార్మిక సంఘం నాయకులు తో చర్చించి, బకాయిలపై ఎమ్మెల్యే హామీ మేరకు సమ్మె విరమింప చేశారు. ఇప్పటికే చెరుకు క్రషింగ్ ఆలస్యం అవ్వడంతో ఎమ్మెల్యే సూచనలు, అభ్యర్థన మేరకు కార్మికులు విధులకు హాజరయ్యారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జాయింట్ కలెక్టర్ జాహ్నవి

విశాలాంధ్ర-వి.మాడుగుల : ప్రతీ ఒక్కరు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింట్ కలెక్టరు ఎం.జాహ్నవి తెలిపారు. జిల్లాలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మాడుగుల గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంకు ఆమె హాజరయ్యారు. పరిసరాలను శుభ్రం చేసి, చెత్తను ట్రాక్టరులో వేసారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం స్వచ్ఛత కోసం అంకితం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ప్రతీ నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అనంతరం డంపింగ్ యార్డును పరిశీలించారు. డంపింగు యార్డులో గల వర్మీకంపోస్టు తయారీ షెడ్డును వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడా చెత్తకుప్పలు ఉండకూడదని, ప్రజలు చెత్తను పంచాయతీ సిబ్బందికి అందజేసేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇఇ వీరన్నాయుడు, తహశీల్దారు కె.రమాదేవి, ఎంపిడిఒ కె.అప్పారావు, ఇఒపిఆర్డి వి.ఎల్.సతీష్ కుమార్, గ్రామ సర్పంచ్ యడ్ల కళావతి, ప్రజలు పాల్గొన్నారు.

తాండవ ప్రాజెక్ట్ ను నిర్లక్ష్యం చేసింది వైసీపీ యే....

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

విశాలాంధ్ర-నాతవరం: గత వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గడచిన ఐదేళ్లలో తాండవ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. శనివారం నాడు తాండవ రిజర్వాయర్ నూతన నీటి సంఘం చైర్మన్, డైరెక్టర్లు, డిసి సభ్యులతో చింతకాయల విజయ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పండించిన పంటను కొనే నాథుడే లేడని, కనీసం తాండవ ప్రాజెక్ట్ కు చైర్మన్ ని కూడా నియమించలేని పరిస్థితి ఉందన్నారు. 56వేల ఎకరాలకు సాగునీరు అందించే తాండవ జలాశయం ప్రధాన గేట్లకు చిల్లు పడితే , ఏడు లక్షలు ఖర్చుపెట్టి గేట్లును బాగుచేసే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తాండవ రిజర్వాయర్ కు 13 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అలాగే చోడవరం ప్రాంతంలో సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని అన్నారు. సమావేశంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, వైస్ చైర్మన్ జోగు బాబు, మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, ఈ ఈ బాల సూర్యం, డిఇ అనురాధ పాల్గొన్నారు.

గొబ్బురులో జోరుగా కోడిపందేలు, బల్లాటలు

విశాలాంధ్ర-కశింకోట : గ్రామాల్లో జరుగుతున్న తీర్థాల ముసుగులో కోడిపందాలు, బల్లాటలు జోరుగా సాగుతున్నాయి. పోలీసులు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేసిన నిర్వాహకులు మాత్రం అవేమీ పట్టించుకోకుండా చాలా మామూలుగానే పందేలు నిర్వహిస్తున్నారు. ఎందుకు ఉదాహరణగా మండలంలోని గొబ్బూరు గ్రామ శివారున ఉన్న పోలవరం కాలవ గట్టు సమీపంలో కోడిపందాలు బల్లాటలు శనివారం రోజంతా జరిగాయి. పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసిన గ్రామాల్లో కోడిపందాలు, బల్లాటల నిర్వహణ ఆగలేదు. కోడిపుంజుల కాళ్ళకు విషపూరితమైన కత్తులు కట్టి నిర్వాహకులు బరిలోకి దించుతున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఈ పందాలు ఆడేందుకు మరింత ఉత్సాహం చూపుతున్నారు. ఈ కోడిపందాలు ఒక వ్యసనంగా మారితే యువకుల భవిష్యత్తుకు మరింత ముప్పు వాటిల్లే ప్రమాదముందని పలువురు ఆందోళన చెందుతున్నారు. కొన్నిచోట్ల కోడిపందాల్లో గొడవలు కూడా జరిగిన సందర్భాలు లేకపోలేదు. పోలీసులు నిఘా ముమ్మరం చేసి కోడిపందాలు, బల్లాటలు ఆడకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై సీఐ అల్లు స్వామి నాయుడును, వివరణ కోరగా గ్రామాల్లో కోడిపందాలు ఆడకుండా నిర్వాహకులకు హెచ్చరికలు కూడా జారీ చేశామని, భేఖాతరు చేసిన వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నామని బదులిచ్చారు

నిజాయితీలో రాజు ... మెకానిక్ రాజు



విశాలాంధ్ర-అచ్యుతాపురం : రోడ్డుపై పోగొట్టుకున్న బంగారం , నగదు ఉన్న బ్యాగును పోలీసుల ద్వారా అందజేసి తన నిజాయితీని చాటుకున్నాడు జంగులూరు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ రాజు . స్టీల్ ప్లాంట్ పక్కన ఉన్న అప్పికొండ గ్రామానికి చెందిన మైలపల్లి భారతి తమ కుటుంబంతో కలిసి అచ్యుతాపురం మీదుగా పూడిమడక వెళుతుండగా మార్గ మధ్యలో ఆ మహిళ యొక్క తులం బంగారం , 1750 నగదు ఉన్న బ్యాగ్ పోయింది . మండలంలో జంగులూరు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ రాజు దొరికిన బ్యాగును పోలీసులకు అందజేశారు . పోలీసులు విచారణ చేసి బాధితురాలను స్టేషన్ కు రప్పించి బంగారం , నగదును అందజేశారు . నిజాయితీని చాటుకున్న బైక్ మెకానిక్ రాజును సీఐ గణేష్ అభినందించి రూ 500 అందజేశారు . మెకానిక్ రాజును ఎస్ఐ , పోలీస్ సిబ్బందితోపాటు పలువురు అభినందించారు .

ఎస్. రాయవరం లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్



విశాలాంధ్ర-యస్. రాయవరం : మండల కేంద్రం ఎస్. రాయవరంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి మనోరమ గ్రామంలోని పర్యటించి ప్రజలకు శుభ్రత చెత్తాచెదారం వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు గ్రామాల్లోని ర్యాలీ చేసి ప్రతిజ్ఞలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ నీరజ, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు స్థానిక టిడిపి నాయకులు కొందరు వెంకటేశ్వరరావు బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ



విశాలాంధ్ర-పాయకరావుపేట: స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల స్థాయి అధికారులు ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతామని, ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి జివి లక్ష్మి, ఎంపిడిఓ జయప్రకాశరావు, సూపరింటెంటు సీహెచ్ఆర్‌కె వర్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అలాగే సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ ఏఈలు మహంకాళి రావు, పరదేశి, సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ లో పాల్గొన్న ఎమ్మెల్యే



విశాలాంధ్ర -చోడవరం: మండలంలోని రేవళ్లు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు పాల్గొన్నారు. ఎంపీపీ గాడి కాశమ్మ అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. " పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత " అనే నినాదంతో గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పూడికుపోయిన డ్రైనేజీ లను ఎమ్మెల్యే, అధికారులు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యానికి భద్రత ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ ఆరోగ్యానికి కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో అంజనేయులు, ఈవోపీఆర్డి ఓ.మహేష్, సచివాలయ ఉద్యోగులు, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాస్, వార్డు సభ్యులు జనసేన నేత సిరిపురపు. రమేష్, పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి ఎన్టీఆర్

ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-కే కోటపాడు: మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం కే కోటపాడు మూడు రోడ్ల జంక్షన్లో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి, ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్ ఆదర్శప్రాయులన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైద్య విధాన పరిషత్ 50 పడకల ఆసుపత్రిలో రోగులకు వళ్ళు రొట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల దేశం పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్ నాయకులు డోకల నరసింహమూర్తి , సబ్బవరపు రామానాయుడు , జూరెడ్డి రాము, బండారు నరసింహనాయుడు, కన్నూరు సూర్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జీవితం అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర-పరవాడ: ఎన్టీఆర్ జీవితం అందరికీ ఆదర్శమని ఏపీ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సంధర్భంగా పరవాడ సంత బయలు వద్ద బాబ్జి, వెన్నెలపాలెంలో బండారు ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, మహిళా అధ్యక్షురాలు పైల వరలక్ష్మి, నాయకులు మాధంశెట్టి నీలబాబు, కన్నూరు వెంకటరమణ, బొడ్డపల్లి అప్పారావు, మేడిశెట్టి బాలాజీ నాయుడు, ఏకుల అప్పారావు, అభినాయుడు తదితరులు పాలన్నారు. అలాగే తానాంలో సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ ఎన్టీఆర్‌కు నిళులర్పించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు.

తెలుగువారి ఆత్మగౌరవం ఎన్టీఆర్

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

విశాలాంధ్ర-నాతవరం : నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నాతవరం గ్రామంలో శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత కాయల విజయ్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేదల పక్షపాతిగా నిలిచారని ఉన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, తెలుగుదేశం మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీపీలు కొండబాబు, విజయకుమార్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య ,మండల తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి లోవ, నాతవరం తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టి నానాజీ, బిజెపి నాయకులు ఎర్ర సూర్యనారాయణ, మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

ఎన్ టి ఆర్ కి భారత రత్న ఇవ్వాలి

మాజీ ఎంపీ పప్పల చలపతిరావు

విశాలాంధ్ర-యలమంచిలి: మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్.టి. రామారావు భారతరత్న ఇవ్వాలని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు కేంద్రాన్ని కోరారు. శనివారం నాడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా యలమంచిలి పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, టిడిపి నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ అన్న ఎన్టీ రామారావు 1983లో తెలుగుదేశం పార్టీ స్థాపించి అతి తక్కువ సమయంలోనే ముఖ్యమంత్రిగా ఎన్నికై పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చిన ఘనత ఎన్టీ రామారావుకి దక్కిందని, గ్రామీణ స్థాయి వరకు రాజకీయం అంటే ఏమిటనేది తెలియజేసిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు. ఎన్టీఆర్కి భారతరత్న ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శి ఆడారి రమణబాబు, గ్రామీణ అధ్యక్షులు ఇతంశెట్టి రాజు, టిడిపి నాయకులు కొలకలూరు విజయబాబు, ఆడారి ఆదిమూర్తి, సూరకాసుల రమణబాబు, లక్ష్మణ్, నమ్మి రమణ, బొద్దపు రమణ, పిల్లా ఆదిబాబు, బొడ్డేడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రుల ఆరాధ్య దైవం

రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు . బుధవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో ప్రగడ ఆధ్వర్యంలోఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు . అనంతరం పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని హాజరయ్యారు . ప్రగడ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు రాజాన రమేష్ కుమార్ , ధూళి రంగనాయకులు , జనపరెడ్డి నరసింగరావు , మేరుగు బాపునాయుడు , జిల్లా టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొనమల్ల కొండబాబు , ధర్మిరెడ్డి నాయుడుబాబు , కూనిశెట్టి రమణ , పుర్రె శ్రీనివాసరావు , కొయ్య శ్రీనివాసరావు , పతివాడ చిన్నయ్యనాయుడు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

21 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర-చోడవరం: స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు క్యాంపు కార్యాలయంలో శనివారం 21 మందికి రూ. 8.90 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత సీ.ఎం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే రాజు, టీడీపీ శ్రేణులు నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన రూ. 8,90,350 లు. చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కనిశెట్టి మత్సరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ పూతి కోటేశ్వరరావు, టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ మారిటైం యూనివర్సిటీ కి భూములిచ్చిన రైతులకు ఉపాధి కల్పించాలి

యూనివర్సిటీ గేట్ ఎదుట భూ నిర్వాసితులు రిలే దీక్షలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని వంగలి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇండియన్ మారిటైం యూనివర్సిటీ కి భూసేకరణలో భూములు ఇచ్చిన రైతులకు ఉపాధి కల్పించాలని గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు శనివారం యూనివర్సిటీ గేట్ ఎదుట నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూసేకరణ సమయములో అధికారులు, ప్రజాప్రతినిధులు భూ నిర్వాహతులకు ఉపాధి కల్పిస్తామని, గ్రామాభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి,నాటి నుండి నేటి వరకు గ్రామంలో ఎటువంటి అభివృద్ధి చేయడం గానీ,నిర్వాహతులకు ఉపాధి కల్పించడం కానీ చెయ్యలేదని వాపోయారు.తాము పలుమార్లు యూనివర్సిటీ యాజమాన్యానికి, ఎమ్మెల్యేలకు, స్థానిక ఎంపీ సీ.ఎం రమేష్ కు పలుమార్లు కలిసి తమ గోడు వినిపించి వినతులను సమర్పించామన్నారు. అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు రిలే దీక్షలు చేపట్టామని తెలిపారు. తమకు న్యాయం జరిగేంతవరకు యూనివర్సిటీ గేట్ ఎదుట రిలే దీక్షలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం యూనివర్సిటీ గెట్ ఎదుట వంటా, వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో స్థానిక సీఐ పిన్నింటి రమణ,తాసిల్దార్ బి.చిన్నకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని దీక్షలు విరమించే ప్రయత్నం చేయగా చర్చలు విఫలమయ్యాయి. రైతులతో ఐఎంయూ డైరెక్టర్ వి .కె.కేశవ్ దేవ్, సిఐ పిన్నింటి రమణ,తహసీల్దార్ బి.చిన్నకృష్ణ చర్చలు జరుపగా విఫలమయ్యాయి. దీంతో యూనివర్సిటీ యాజమాన్యం స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల బాబు ను కలిసారు. రైతులు యూనివర్సిటీ గేట్ ఎదుట నిరసన దీక్షలు కొనసాగిస్తున్నారు. రైతులు తమకు న్యాయం జరిగేంతవరకు దీక్షలు విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల శ్రీ హేమ గణేష్, జెట్టి ప్రసాద్,జెట్టి హేమంత్, జెట్టి పెంటరావు,ఉప సర్పంచ్ గొర్లి అప్పల నాయుడు, ముమ్మన అప్పలరాజు, జెట్టి శ్రీను, జెట్టి సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఘనంగా సీతారాముల వారి తీర్థ మహోత్సవాలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలం లోని గుల్లేపల్లి, తవ్వవానిపాలెం, ఇరువాడ, పైడివాడ అగ్రహారం గ్రామాలలో సీతారాముల తీర్థ మహోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారాములకు గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించారు. గుల్లేపల్లి గ్రామంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి రామనాయుడు, బండారు మంగ శ్రీనుల ఆధ్వర్యంలో సీతారాముల తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే తవ్వావానిపాలెం గ్రామంలో సర్పంచ్ బోకం స్వామినాయుడు ఆధ్వర్యంలో తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పైడివాడ అగ్రహారం గ్రామంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు అక్కిరెడ్డి దుర్గి నాయుడు రామలక్ష్మి,బొబ్బరి కన్నారావు, కోన సత్యనారాయణ, రాపర్తి ముత్యాలనాయుడు, మదక సూరిబాబు, సియాద్రి

డ్రైనేజీల ఆక్రమణపై ఫిర్యాదు

విశాలాంధ్ర-రోలుగుంట : మండల కేంద్రంలో మురుగు కాల్వలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, స్థానిక పంచాయతీ కార్యాలయంలోను శుక్రవారం ఫిర్యాదు చేశామని తెలుపుతూ తిరిగి శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట ఎంపీడీవో వి.ఎన్ నాగేశ్వరరావు ఉన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆరో వార్డు కొట్టే వారి వీధిలో శ్రీవిజ్ఞాన స్కూల్ వద్ద, మరికొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ ఆక్రమణకు గురైంది. దీనివల్ల డ్రైనేజీ పూడుకుపోయి మురుగునీరు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. దీంతో దోమలు విజృంభించి ప్రజలను రోగాలపాలు చేస్తున్నాయి. తక్షణమే ఆక్రమణ తొలగించి పూడుకుపోయిన డ్రైనేజీని శుభ్రపరచాలని, రోగాలను నియంత్రించాలని గ్రామస్తులు కొట్టే సంజీవరావు, అరిపి త్రినాథ్, విజయ, ప్రసాద్, నాగమణి, ఫిర్యాదులో తెలిపారు.

వ్యర్థాలకు నిప్పు పెడుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



విశాలాంధ్ర-పరవాడ: మండలంలో తాడి గ్రామాన్ని ఆనుకొని శివాలయం సమీపంలో గల కొండ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా ఫార్మా వ్యర్థాలను నిల్వచేసి నిప్పుపెడుతున్న కంపెనీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఫార్మా వ్యర్థాలు మండుతున్న ప్రాంతాన్ని శనివారం ఆయన డివైఎఫ్ఐ నాయకులు గల్లా భార్గవ్ తో కలిసి పరిశీలించారు. సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ జనావాసాలకు దగ్గరలో ఫార్మా వ్యర్థాలు మండించడం వలన కాలుష్యం వెదజల్లి గ్రామస్తులు తీవ్ర అస్వస్థత గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంకీ యాజమాన్యం చెక్ పోస్టులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్లనే గ్రామాలను ఆనుకొని ఆరుబయటే వ్యర్థాలను నిల్వ చేసి మండిస్తున్నారని పేర్కొన్నారు. ఓ పక్క ఫార్మా కాలుష్యంతో అల్లాడుతున్న గ్రామస్తులకు మరోపక్క దుర్వాసనతో కూడిన పొగ వెద జల్లడంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆరోపించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు విచారణ జరిపించి సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

నేడే శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి తీర్థం

విశాలాంధ్ర-యలమంచిలి: యలమంచిలి పట్టణం ధర్మవరంలో వెలసిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవానికి ఈ నెల 19 ఆదివారం నాడు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీర్థ మహోత్సవానికి ప్రత్యేక పూజలు, 5 స్టేజిలతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు కోరారు సాంబ, కోరారు నరేష్, కోరారు కొండబాబు, మడగల సత్యనారాయణ, కోరారు గోవిందు, పిల్లా రాము, టీవీస్ నాగేశ్వరరావు, ఎబి ఎల్ రాజు, జి.మురళి, కోరారు శ్రీను, కోరారు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సబ్బవరం శివాలయం పునః నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని శివాలయం పునఃనిర్మాణానికి సబ్బవరం పంచాయతీ శివారు చిన్నగొల్లలపాలెం గ్రామానికి చెందిన సింగంపల్లి అప్పలనాయుడు రూ. 25,116 ఆర్థిక సహాయం శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా సింగంపల్లి అప్పలనాయుడు కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, కోరాడ శ్రీనివాసరావు ,ముర్రి కనకరాజు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక మూడు రోడ్లు కూడలి లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గండి బాబ్జి తనయుడు, యువ నాయకులు గండి వంశీ దీప్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే టిడిపి సీనియర్ నేతలు ఒకరి తర్వాత ఒకరు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గండి వంశి దీప్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రపంచ నలుమూలల తెలుగు వారి కీర్తిని చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని అన్నారు. అలాగే పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసినట్లు ఆయన ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గండి ముత్యాల నాయుడు,భరణికాన సాయినాథరావు, గండి దేముడు, పి. బి. బి. ఎస్. ఎన్ రాజు, కోటాన అప్పారావు, గవర అప్పారావు, కె రామకృష్ణ రాజు, దొడ్డి సూర్యప్రకాష్, ఆదిరెడ్డి పోతరాజు, రొంగలి దేముడుబాబు, పల్లా తాతారావు, కోరాడ శ్రీనివాసరావు, లెక్కల అప్పలనాయుడు, బర్ల రమణ, దాసరి వెంకట రమణ, కిల్లి వెంకట సత్యనారాయణ, పడాల వెంకటరమణ, రోమాల చంద్రశేఖర్, పెద్దాడ రమణమ్మ, పోతల శ్రీనివాసరావు, పంచాడ శ్రీను, పైల రమణ, బోకం బాలకృష్ణ ,రెడ్డి దేముడి బాబు, పోతల కనక, ఎంపీటీసీలు, సర్పంచులు, టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్లలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-కోటవురట్ల: మండలంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు తెలుగు తమ్ముళ్లు శనివారం ఘనంగా నిర్వహించారు. కోటవురట్ల, కైలాసపట్నం గ్రామాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు మండల తెదేపా అధ్యక్షుడు జానకి శ్రీనివాసరావు, భీముని మాణిక్యాలరావు, వీవీ సూర్యారావు, సుంకర బాబ్జి, కోలా రమేష్, పురం నరసింహారావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పాములవాకలో తెదేపా సీనియర్ నాయకులు జనార్ధన్, భాస్కరరావు జల్లూరు లో అనకాపల్లి జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, కే.వెంకటాపురంలో మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గొట్టివాడ, చౌడువాడ, రామచంద్రపురం, కొడవటిపూడి, ఎండపల్లి, రాజుపేట, లింగాపురం, అన్నవరం గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జనసేన నాయకులు పినపాత్రుని బాబ్జి, బత్తుల అప్పారావు, బత్తుల రామకృష్ణ, పదిలం గోవిందు, పేరుల శ్రీను, తంగేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్
ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

విశాలాంధ్ర-మునగపాక: తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్,యలమంచిలి నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు.శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురు వెళ్లి తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో కేవలం 9 నెలలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన అన్నారు.తెలుగు జాతీ పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు.దివంగత నేత నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ,మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు,అనకాపల్లి పార్లమెంటరీ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దాడి ముసిలినాయుడు,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్,అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి మళ్ళ రాజేష్,అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరాహ నర్సింగరావు,జిల్లా ప్రచార కార్యదర్శి రేబాక మాలతి,టిడిపి సీనియర్ నాయకులు మొల్లేటి సత్యనారాయణ,కొర్రపాటి వీర రాజశేఖర్,నియోజవర్గ యాదవ సంక్షేమ సంఘం సాధికార సభ్యులు సబ్బి శ్రీనివాసరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు ఉల్లింగల సంతోష్,మండల తెలుగు యువత అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్,మునగపాక గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ,టీడీపి సీనియర్ నాయకులు వెలగ మురళి, ఎల్లపు శ్రావణ్ కుమార్,ఉస్తేల్ నాయుడు,పొతిన నాగ శివ,పెంటకోట శ్రీరామ్ మూర్తి,జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు కాళ్ళ చంద్రమోహన్,మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము,పూసర్ల సత్యనారాయణ, వాడ్రాపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సూరిశెట్టి రాము పాల్గొన్నారు

తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్

విశాలాంధ్ర-రాంబిల్లి: టీడీపీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మం డలంలో హరిపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.శనివారం నాడు రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగ నాయకులు గ్రామ కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు మరణించి నేటికి 29ఏళు గడిచాయన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించారని, 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను సీఎం చేశారని గుర్తుచేశారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని నందమూరి తారక రామారావు చాటారని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ధూళి రమణ, ధూళి అప్పలనాయుడు,పార్టీ అధ్యక్షులు అప్పారావు,నాయుకులు పైడిరాజు,కిల్లడా శ్రీను, కోన అప్పలనాయుడు, వెంకునాయుడు,అధిక సంఖ్యలో హరిపాలెం,వెంకటాపురం కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-యస్. రాయవరం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు మండలంలో కొరుప్రోలు గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, కొత్త పోలవరంలో టిడిపి సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకట్రాజు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రం ఎస్. రాయవరంలో గురజాడ గురజాడ ఆడిటోరియం వద్ద టిడిపి సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వివిధ గ్రామాల్లో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు అభిమానులు ఎన్టీఆర్ వర్ధంతిని జరిపారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ, ప్రత్తిపాటి సత్యనారాయణ,కోన అప్పలరాజు, అల్లు నరసింహమూర్తి, పుట్టా సుధాకర్, కోడ లోవరాజు, కొవిరి బంగారి, బత్తుల వాసు, దుబాసి రమేష్, అంకాబత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివంగత ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-పాయకరావుపేట: దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి పాయకరావుపేట మండలం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారి వైజంక్షన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను తోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు గొర్రెల రాజబాబు కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నామవరం, పాల్తేరు గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బొంది కాశీవిశ్వనాథ్, కంకిపాటి వెంకటేశ్వరరావు, మజ్జూరి నారాయణ రావు, యాళ్ల వరహాలబాబు, గూటూరు శ్రీనివాసరావు, చింతకాయల రాంబాబు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, పల్లా విలియంకేరి, జూరెడ్డి ప్రసాద్, కలిగట్ల శ్రీను, మలిపెద్ది వెంకటరమణ, పిన్నింటి సూరిబాబు, రాజాన ఆది, తలారి రాజా, గొల్లపల్లి నాగు, కురందాసు శివ, గొర్ల లక్ష్మీనారాయణ, చిరుకూరి పేర్రాజు, సలికే రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎం.కోడూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడు గుల మండలం ఎం.కోడూరు గ్రామంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, స్కూల్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి అప్పారావు, యూనిట్ ఇన్‌చార్జ్ జల్లి సూర్యప్రకాశరావు, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ శనివాడ సత్యనారాయణ, టీడీపీ గ్రామ కార్యదర్శి ఎన్నేటి కొండలరావు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను మన గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కురాందాసు నూకరాజు వెలగా శ్రీను వైబోయిన రమణ కక్కిరాల సురేష్ అడ్దూరి లోవరాజు కె వి సత్యనారాయణ చిలుకూరి రామ సూర్య నారాయణరాజు కర్రీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి ఏడి దినేష్ కుమార్

విశాలాంధ్ర-కే కోటపాడు : ఈనెల 20 నుండి 31వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఈ దినేష్ కుమార్ తెలిపారు. పశువులకు లేగ దూడలకు , గొర్రెలు, మేకలు, కోళ్లకు టీకాల కార్యక్రమం ఉంటుందన్నారు. అనారోగ్యంతో ఉన్న ఎదకురాని గర్భకోశ వ్యాధులు గల పశువులకు ఉచితంగా చికిత్స అందిస్తామన్నారు. ప్రతిరోజు రెండు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ శిబిరాల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ శిబిరాల్లో అందించే చికిత్సల వలన పాడిపశువులు , గొర్రెలు మేకలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఉత్పాదక శక్తి పెరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా రైతులను కోరారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

విశాలాంధ్ర-కే కోటపాడు: జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్వీ పద్మావతి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. జవహర్ నవోదయ విద్యాలయ విశాఖపట్నంకు చెందిన అధికారితో పాటు 15 మంది ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణలో పాల్గొన్నారు. కే. కోటపాడు దేవరాపల్లి మండలాలకు చెందిన 192 మంది ఇంగ్లీష్ మీడియం 132 మంది తెలుగు మీడియం విద్యార్థినీ విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు.

లక్ష్మణరావు, అక్కిరెడ్డి అచ్చిబాబు, అక్కిరెడ్డి పెద చిన్నోడు, పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్షలు

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో నక్కపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన నవోదయ ఆరవతరగతి ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఛీఫ సూపరింటెండెంట్ ఆర్. నాగన్నదొర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షలను స్క్వాడ్ బృందం జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణాధికారి శ్రీధర్ రెడ్డి , స్థానిక మండల విద్యాశాఖాధికారులు కె.నరేష్, వేమగిరి నూకరాజు ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షల నిర్వహణ పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఛీఫ్ సూపరింటెండెంట్ ఆర్. నాగన్నదొర మాట్లాడుతూ 240 మంది పరీక్షలకు హాజరు కావలసి యుండగా 211 మంది హాజరయ్యారన్నారు.వీరిలో బాలురు 18,బాలికలు 11 వెరశి 29 మంది పరీక్షలకు హాజరు కాలేదన్నారు.జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలమేరకు మండల తహాశీల్దార్ బృందం పరీక్షలు నిర్వహణ ను దగ్గర ఉండి పర్యవేక్షించారు. విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా వైద్యం,త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. పరీక్షా కేంద్రం సమీపంలో 144 సెక్షన్ విధించామన్నారు. పరీక్షలు ప్రశాంత ముగిసాయి.

నవోదయ పరీక్షకు 191మంది హాజరు

విశాలాంధ్ర -పాయకరావుపేట: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షకు 191మంది విద్యార్థులు హాజర య్యారు. పరీక్షలకు 40మంది విద్యార్థులు హాజరు కాలేదు. పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిండెంటుగా కెఎన్ సూర్యనారాయణ, పరిశీలకులుగా జి.సత్యనారాయణ వ్యవహరించారు. మండల విద్యాశాఖ అధికారి-2 జి.రమేష్‌బాబు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.

రీ సర్వేపై గ్రామసభ, అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- పాయకరావుపేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది రీసర్వేపై గ్రామసభ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో మానవహారం నిర్వహించారు. గ్రామంలో జరుగనున్న భూములు రీసర్వేకి రైతులు సహకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో రైతులు అందుబాటులో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, టిడిపి నాయకులు చింతలపు ప్రదీప్, డిప్యూటీ తహశీల్దార్ రాజేంద్రప్రసాద్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళి
మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు

విశాలాంధ్ర -డెంకాడ: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం డెంకాడ మండలం అక్కివరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి పేదలకు పండ్లు పంపిణీ చేసిన నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కంది భాస్కర్ రావు కంది సురేష్ , వైస్ సర్పంచ్ కంది సత్యనారాయణ , తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో పలుచోట్ల స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు

అచ్యుతాపురంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ కూండ్రపు విమలా నాయుడు, మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కోడలిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు . స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు . గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు , అధికారులు , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంటలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-రోలుగుంట: ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం రోలుగుంట మండలం ఎంకె పట్నం గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి.మనోహర్ పాల్గొని పర్యావరణ పరిరక్షణలో సామాజిక బాగస్వామ్యాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం ఎంపీడీఓ వి.ఎస్. నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నిచోట్లా పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. కాలువల్లో పూడిక తొలగింపు, సామూహిక మరుగుదొడ్ల శుభ్రం, ప్రతీ గ్రామంలోనూ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర- సబ్బవరం: పర్యావరణ పరిరక్షణలో సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించాలని ఎంపీడీవో పి పద్మజ అన్నారు. మండల కేంద్రం లోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎంపీడీవో పి. పద్మజ ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం నుంచి ర్యాలీ, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపుమేరకు ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో, ఆదివారం సంత ఆవరణలో చెత్తను తొలగించి పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఈ ఓ ఆర్ డి చైతన్య, ఏవో కె .ఎస్.పి నారాయణ రావు, సచివాలయం సిబ్బంది, మండల పరిస్థితి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.